తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ శుక్రవారం 24 - 07 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 6

# నేడు మోత్కూరుకు మంత్రి వెంకట్ రెడ్డి రాక

❖ మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

## కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి



ప్రజావారధి/మోత్కూరు

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుక్రవారం మోత్కూరు మండలంలో పర్యటించనున్నారని కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ ఎలుగు పార్వతమ్మయాదయ్య కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారిని పరామర్శిస్తారన్నారు. అనంతరం మోత్కూరు నుంచి రాజన్నగూడెం వరకు నిలిచిపోయిన రోడ్డు విస్తరణ పనులను ఆర్అండ్బీ శాఖ అధికారులతో కలిసి పరిశీలించి బీటీ రోడ్డు పనులు పూర్తి చేయించనున్నట్టు చెప్పారు. మోత్కూరులో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పలు డెవలప్మెంట్ పనులతో పాటు ఇతర అంశాలపై చర్చిస్తారని తెలిపారు. ఉదయం 11 గంటలకు మోత్కూరు వస్తారని, మంత్రి వెంకట్ రెడ్డికి ఘన స్వాగతం పలకాలని, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న ఆయన వెంట ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

# ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజావారధి/మోత్కూరు

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక నూర్-ఎ-మసీదులో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరసానిపల్లి సందీప్, మండల ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి బుశిపాక రమేష్, నాయకులు ఎండి.షాకిరుద్దీన్, నల్ల నరేష్, బుశిపాక నరేష్, మైనార్టీ నాయకులు అల్తాఫ్, ఆరోన్, అలీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూరు మున్సిపాలిటీలో..

# రూ.కోటి పనులకు గ్రహణం



- ❖ డంపింగ్ యార్డు పనులకు టీయూఎఫ్ఐడీసీ నుంచి రూ.కోటి మంజూరు
- ❖ కాంట్రాక్టర్ ఖరారైనా సైట్ అప్పగించని మున్సిపల్ అధికారులు
- ❖ 4 నెలలవుతున్నా సైట్ అప్పగించకపోవడంలో ఆంతర్యమేమిటో..?
- ❖ వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఫోన్ ఎత్తని ఇన్‌చార్జి కమిషనర్

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మున్సిపాలిటీలో డెవలప్‌మెంట్ పనులపై వరుస వివాదాలు నెలకొంటున్నాయి. ఇటు కొత్తగా డెవలప్‌మెంట్ పనులు కాక, అటు మంజూరైన పనులు ముందుకు పడకపోవడంతో అడ్డుపడుతున్న అదృశ్య శక్తులేమిటోనన్న చర్చ నడుస్తోంది. మున్సిపల్ కేంద్రంలోని సేక్రెడ్ హార్ట్ హైస్కూల్ ఎదురుగా లూర్దు నగర్ వెనకాల ఉన్న ప్రభుత్వ స్థలంలో మున్సిపాలిటీ డంపింగ్ యార్డు నడుస్తోంది. డంపింగ్ యార్డులో పలు నిర్మాణాల కోసం టీయూఎఫ్ఐడీసీ నుంచి రూ.కోటి నిధులు మంజూరయ్యాయి. ఆ పనులకు సుమారు 8 నెలల కిందట టెండర్ పిలువగా కాంట్రాక్టర్ పల్లపు వెంకన్న ఆ పనులను దక్కించుకున్నారు. ఆ పనులు చేసేందుకు సదరు కాంట్రాక్టర్ ప్రభుత్వంతో అగ్రిమెంట్ కూడా కుదుర్చుకున్నారు.

### టీయూఎఫ్ఐడీసీ నుంచి రూ.కోటి మంజూరు

ప్రస్తుతం పట్టణంలో సేకరించిన చెత్తను తాత్కాలికంగా ఉన్న డంపింగ్ యార్డులోనే వేసి కాల్చివేస్తున్నారు. పూర్తిస్థాయిలో నిర్మాణాలు చేసేందుకు టీయూఎఫ్ఐడీసీ నుంచి రూ.కోటి నిధులు మంజూరయ్యాయి. ప్రస్తుతం నిర్వహిస్తున్న డంపింగ్ యార్డు సర్వే నంబర్ 947లో సుమారు ఆరు ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది. పట్టణంలో ప్రతిరోజూ సుమారు 6 టన్నుల చెత్త వస్తోంది. ఈ చెత్త నిర్వహణకు మున్సిపల్ సిబ్బంది నానా ఇబ్బందులు పడుతున్నారు. మంజూరైన నిధులతో డంపింగ్ యార్డులో వేర్వేరుగా తడి, పొడి చెత్త సేకరణ, కంపోస్ట్ షెడ్, డీఆర్‌సీసీ షెడ్ (ప్లాస్టిక్ వ్యర్థాలు వేరే చేయడానికి), అప్రోచ్ రోడ్డు, కొంతమేర ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేయాల్సి ఉంది. చెత్తను కాల్చివేస్తుండటంతో వాతావరణ కాలుష్యంతో పాటు ఇబ్బందులు తలెత్తుతుండటంతో చెత్తను కాల్చకుండా ప్రత్యేక పద్ధతిలో కెమికల్స్‌తో చెత్తను ప్రాసెస్ చేసే అవకాశముంటుంది.

### 4 నెలలవుతున్నా సైట్ అప్పగించకపోవడంలో ఆంతర్యమేమిటో..?

టెండర్ పూర్తయి కాంట్రాక్టర్ ఖరారైనా పనులు చేసేందుకు నేటికీ సైట్‌ను కాంట్రాక్టర్‌కు అప్పగించడం లేదు. దీంతో సుమారు 4 నెలలుగా పనులు పెండింగ్‌లో ఉన్నాయి. 2025 నవంబర్‌లో టెండర్ ఖరారు కాగా, 2026 ఏప్రిల్‌లో కాంట్రాక్టర్ అగ్రిమెంట్ చేసుకున్నట్టు తెలిసింది. సైట్ అప్పగించాలని కాంట్రాక్టర్ పలుమార్లు మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయినట్టు సమాచారం. సర్వే నంబర్ 947లో ఉన్న ప్రభుత్వ భూమి 6 ఎకరాల స్థలం ఉండగా డంపింగ్ యార్డులోకి వెళ్లేందుకు బాట విషయంలో కొందరు రైతులు అభ్యంతరం చెబుతున్నట్టు సమాచారం. రైతులతో మాట్లాడి సమస్యను పరిష్కరించకుండా నెలల తరబడి ఖరారైన పనులను పెండింగ్‌లో పెడితే ఆ పనులు రద్దయ్యే ఛాన్స్ ఉందంటున్నారు. పలువురు కౌన్సిలర్లు కూడా మున్సిపల్ అధికారులను సమస్యను పరిష్కరించి డంపింగ్ యార్డు పనులు చేసేలా కాంట్రాక్టర్‌కు సైట్ అప్పగించాలని కోరినట్టు తెలిసింది. ఈ విషయమై మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ నర్సయ్యను వివరణ కోరేందుకు ఫోన్ చేయగా ఆయన ఫోన్ ఎత్తలేదు.

# ఘనంగా ఎంపీ చామల జన్మదిన వేడుకలు

## అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసిన కాంగ్రెస్ శ్రేణులు

## సాయిబాబా ఆలయంలో అన్నదానం



ప్రజావారధి/మోత్కూర్

భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి ఎంపీ చామలకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి నిత్యం ప్రజల మధ్య ఉంటూ పని చేస్తున్నారని, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం స్థానిక సాయిబాబా ఆలయంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, జిల్లా కార్యదర్శులు అవిశెట్టి అవిలిమల్లు, కూరెళ్ల శ్రీరాములు, పర్రెపాటి యుగంధర్, మండల అధ్యక్షుడు రాచకొండ బాలరాజు, మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్నసోమనర్సయ్య, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, కౌన్సిలర్లు కారుపోతుల వెంకన్న, బీసు శ్రీకాంత్, పన్నాల శ్రీవిద్య




శ్రీనివాస్ రెడ్డి, మెంట రమణనగేష్, కుర్మిళ్ల ప్రమీల రాములు, పీఏసీఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మార్కెట్ డైరెక్టర్ ఎండి.సమీర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు అన్నెపు పద్మ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరసానిపల్లి సందీప్, ఉపాధ్యక్షులు అవిశెట్టి కిరణ్‌కుమార్, సుంకిశాల అనిల్, నాయకులు తండ సత్తయ్య, బద్దం నాగార్జునరెడ్డి, గనగాని అనిల్, ఎడ్ల శ్రీను, కారుపోతుల శ్రీను, లెంకల వేణు, ఎండి.షాకీర్, పి.శేఖర్‌చారి, బుశిపాక నరేష్, ఆలకుంట్ల రాజు, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
24 - 07 - 2026

# ఘనంగా ఎంపీ చామల జన్మదిన వేడుకలు



- రక్తదానం, అన్నదానంతో సేవా కార్యక్రమాలు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

ప్రజావారధి/శాలిగౌరారం

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఆయన స్వగ్రామం శాలిగౌరారంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేస్తున్నారని, పార్లమెంట్ లో తెలంగాణ రాష్ట్ర సమస్యల సాధన పట్ల గొంతెత్తి వినిపిస్తున్న మంచి నాయకుడని కొనియాడారు. ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో 600 మందికి అన్నదానం చేశారు.




శాలిగౌరారం లయన్స్ క్లబ్, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నల్లగొండ రెడ్‌క్రాస్ సహకారంతో యువకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు, జ్యూస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింత ధనుంజయ్య, రాష్ట్ర నాయకులు నూక కిరణ్ కుమార్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, మండల మాజీ అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, మార్కెట్ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, వైస్ చైర్మన్ నరిగె నర్సింహ,



సింగిల్‌విండో వైస్ చైర్మన్ చామల మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు చామల జైపాల్ రెడ్డి, చాడ సురేష్ రెడ్డి, ఎర్ర యాదగిరి, నోముల జనార్దన్, తీరుపారి మల్లయ్య, బెల్లి వీరభద్రం, భూపతి అంజయ్య, బొమ్మగాని రవి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి వేముల గోపినాథ్, వడ్లకొండ పరమేష్ , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ గణేష్, బోడ అరుణ్, పెరుమాండ్ల నరేష్, నూక కిషోర్, లోడంగి మహేష్, సర్పంచులు కట్టంగూరి సురేందర్ రెడ్డి, తోటకూరి పరశురాములు, సుంచు నర్సింహ, మార్కెట్ డైరెక్టర్లు పడాల రమేష్, గైగుల్ల అవిలయ్య, లతీఫ్, కూతాటి సోమయ్య, దేవరకొండ జయరాజు, బోడ దానయ్య, నాయకులు జమ్ము అశోక్, పుల్లూరి దేవేందర్, ననుబోతు అంజయ్య, గూని వెంకటయ్య, ఎర్ర సుధాకర్, కల్లూరి సైదులు, ఆకుల శ్రీనివాస్, గుత్తా రవీందర్ రెడ్డి, బండమీది రమేష్, తాటిపాముల రవి, సుల్తాన్ యల్లయ్య, షేక్ జహంగీర్, నోముల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
24 - 07 - 2026

# అధిక ధరలకు ఎరువులు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలి

## బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు జమ్ము రమేష్

ప్రజావారధి/శాలిగౌరారం

శాలిగౌరారం మండలంలో రైతులను ఫర్టిలైజర్ షాపుల యజమానులు దోచుకుంటున్నారని బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు జమ్ము రమేష్ ఆరోపించారు. శాలిగౌరారంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించి డీఏపీ బస్తాను రూ.70 రూపాయలు, ఆన్‌లైన్‌లో యూరియా బస్తాకు రూ.300 అదనంగా వసూలు చేస్తున్నారని రైతులు చెబుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని పలుమార్లు మండల వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, పైగా అధిక ధరలకు విక్రయిస్తున్న షాపు యజమానులకు అధికారి మద్దతు ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని ఆరోపించారు. అధిక ధరలకు ఎరువులు అమ్మడంతో చిన్న, సన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక ధరలకు విక్రయిస్తున్న షాపులపై వెంటనే దాడులు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మండల వ్యవసాయ అధికారిపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



# ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షిత ప్రయాణం


## ఆర్టీసీ నల్లగొండ డీఎం వెంకటరమణ

ప్రజావారధి/శాలిగౌరారం

ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం సురక్షితంగా ఉంటుందని, సురక్షిత ప్రయాణం కోసం ప్రయాణికులు ఆర్టీసీ బస్సులను ఆదరించాలని ఆర్టీసీ నల్లగొండ డీఎం ఎం.వెంకటరమణ కోరారు. గురువారం ఆయన నకిరేకల్ నుండి వల్లాల, శాలిగౌరారం, గురజాల, చిత్తలూరు మీదుగా నడిచే ఆర్టీసీ బస్సులో ప్రయాణించి రూట్ సర్వే చేశారు. ఈ సందర్భంగా బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులు, ప్రయాణికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శాలిగౌరారంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పక్కా రోడ్లు ఉన్న ప్రతి పల్లెకు బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ రూట్ లో రోడ్లు శిథిలావస్థకు చేరడంతో డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారని, ఆయా గ్రామాల సర్పంచులు రోడ్లకు మరమ్మత్తులు చేయిస్తే మరిన్ని బస్సులు వేస్తామని తెలిపారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీకి ఆదాయం మెరుగుపడిందని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవడానికి అన్నివర్గాల ప్రయాణికులు ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నార్కట్ పల్లి డిపో ట్రాఫిక్ ఇంచార్జ్ (టీఐ-3) సీహెచ్ఎం.చారి ఆయన వెంట ఉన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
24 - 07 - 2026

# ఢిల్లీలో ఘనంగా ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



## పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు

ప్రజావారధి/శాలిగౌరారం

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తన జన్మదిన వేడుకలను ఢిల్లీలోని పార్లమెంట్ ఛాంబర్‌లో గురువారం రాత్రి కుటుంబ సభ్యులు, అభిమానుల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా శాలిగౌరారంకు చెందిన చామల అనిల్ రెడ్డి, చాడ సురేందర్ రెడ్డి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రసంశించారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో పెండింగ్ ప్రాజెక్టులు, రైల్వే, రహదారుల అభివృద్ధి కోసం కేంద్రం నుండి మరిన్ని నిధులు తీసుక రావాలని కోరారు. ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రథమ ప్రాధాన్యమని అన్నారు. పార్లమెంట్ లో తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం నిరంతరం గళమెత్తుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీలో ఉన్న పలువురు తెలంగాణ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కేటీఆర్‌ను కలిసిన సోంమల్లు



ప్రజావారధి/మోత్కూరు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను రైతుబంధు సమితి మోత్కూరు మండల మాజీ అధ్యక్షుడు కొండా సోంమల్లు కలిశారు. గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కేటీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. నాయకులు దొండ మహేందర్ ఆయన వెంట ఉన్నారు.

# మృతుని కుటుంబానికి మైవిలేజ్ వాట్సాప్ గ్రూప్ చేయూత



## రూ.50,500 నగదు, క్వింటన్నర బియ్యం అందజేత

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని జామచెట్లబావి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రెడ్డబోయిన రవీందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మైవిలేజ్ వాట్సప్ గ్రూప్ సభ్యులు, దాతలు చేయూతనిచ్చారు. వాట్సాప్ గ్రూప్ ద్వారా రూ. 45,500, క్వింటన్నర బియ్యం, 9వ వార్డు కౌన్సిలర్ బీసు శ్రీకాంత్ గౌడ్ రూ.5 వేలు అందించగా మొత్తం రూ.50,500 నగదు, క్వింటన్నర బియ్యం కౌన్సిలర్ బీసు శ్రీకాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ ధబ్బేటి విజయరమేష్ చేతుల మీదుగా మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాట్సాప్ గ్రూప్ ప్రతినిధులు బీసు రాంబాబు, బట్టు నరేశ్, బీసు సత్తయ్య, ధబ్బేటి సోంబాబు, గనగాని మహేశ్, గణేష్, నాయకులు పర్రెపాటి యుగంధర్, ఎర్రబెల్లి క్రిష్ణ పాల్గొన్నారు.

# రైతులు కంది సాగు చేయాలి




ప్రజావారధి/మోత్కూరు
ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు వరికి బదులుగా కంది సాగు చేయాలని తహసీల్దార్ జ్యోతి, మండల వ్యవసాయాధికారిణి వి.కీర్తి కోరారు. మోత్కూరు మండలం రాగిబావి, పాటిమట్ల, అనాజిపురం, దత్తప్పగూడెం గ్రామాల్లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గురువారం రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగు పై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో రైతులు నష్టపోకుండా తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకుని సాగు చేయాలని సూచించారు. కంది సాగును ప్రోత్సహించేలా ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై పీఆర్‌జీ-176 రకం కంది విత్తనాలు అందజేస్తుందని, సబ్సిడీ విత్తనాలు తీసుకునే రైతులు రైతు వేదికల్లో ఏఈవోలను సంప్రదించాలన్నారు. దీర్ఘకాలిక ఆదాయం పొందడానికి ఆయిల్ ఫాం సాగును ప్రోత్సహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచు గుండు యాదగిరి, అనాజిపురం ఉపసర్పంచ్ గోరుపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఏఈవోలు కల్యాణి, సింహప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.